# దుర్గాసప్తశతీ (చండీ) హోమ విధానము

**ఈ గ్రంథంలో "అపూర్వ" విశేషాలు**

### దుర్గాసప్తశతి – వరాల జల్లు

దేవతల స్తోత్రాలకు మెచ్చిన జగన్మాత ఈ క్రింది విధంగా అనుగ్రహభాషణం చేసింది –

"మధుకైటభ వధ, మహిషాసుర వధ, శుంభనిశుంభుల వధ – దుర్గాసప్తశతిలోని గాథలను భక్తితో కీర్తించేవారు నా అనుగ్రహాన్ని పొందుతారు. (11,12,13 అధ్యాయాలు)

"నా భక్తులకు పాపాలు లేకుండా చేస్తాను.

"వారి ఆపదలను తొలగిస్తాను.

"నా భక్తులకు దారిద్ర్యం, ఇష్టజనులతో వియోగం, గ్రహపీడ, ఉత్పాతభయం, వ్యాధిభయం, దుస్స్వప్నభయం, బాలారిష్టాలు మొదలైన కష్టాలు లేకుండా చేస్తాను.

"అరణ్యమధ్యంలోగాని, సముద్రమధ్యంలోగాని, అగ్నిమధ్యంలోగాని, యుద్ధమధ్యంలోగాని, శత్రుమధ్యంలోగాని, శస్త్రాస్త్రమధ్యంలోగాని, దుష్ట పరిపాలకులమధ్యంలోగాని, రాక్షసమధ్యంలోగాని, సింహవ్యాఘ్ర మత్తేభాది క్రూరమృగమధ్యంలోగాని ఇరుక్కొనినవారిని నేను రక్షించి, వారిని దరిజేరుస్తాను.

"యుద్ధరంగంలో అజేయపరాక్రమంగలవారినిగా చేస్తాను

"సిరి సంపదలతో తులతూగేట్లా చేస్తాను

"పుత్రపౌత్రాభివృద్ధిని, వంశాభివృద్ధిని చేస్తాను.

"శుభపరంపరను అందిస్తాను.

"ఈ ప్రపంచంలో అనావృష్టి ఏర్పడినపుడు, నా అంతట నేనే భూమిపై అవతరించి, వివిధ రకముల శాకములతో (కూరగాయలతో) జీవజాలాన్ని పోషిస్తాను. (అప్పటినుండి నన్ను శాకంభరి అని పిలుస్తారు).

"హిమాలయ పర్వతాలలో తపస్సు చేసుకునే మునీశ్వరులను హింసించే రాక్షసులను భయంకరమైన రూపాన్ని ధరించి, వధిస్తాను (అప్పటినుండి నన్ను భీమాదేవి అని సంబోధిస్తారు).

"ముల్లోకాల హితాన్ని కాంక్షించి, తుమ్మెదరూపాన్ని ధరించి, రాక్షసబాధను నివారిస్తాను (అప్పటినుండి నన్ను భ్రామరి, లేక భ్రమరాంబ అని పిలుస్తారు).

"ఈ విధంగా ముల్లోకాలలోని జీవులందరినీ రక్షిస్తూ ఉంటాను.

**'ప్రసన్నురాలైన జగన్మాత మనుష్యులకు మోక్షాన్ని కూడా ప్రసాదిస్తుంది'**

ఇది నా ప్రతిజ్ఞ !"

ఇదీ **"అమ్మమాట"**. ఇది మామూలు మాటకాదు.

**ఇది అమ్మవాగ్దానం! ఇది జగన్మాత ప్రతిజ్ఞ !**


| | | |
|---|---|---|
| Book Size | : | 8.5" x 5.5" |
| Number of Pages | : | 534 |